రైతులకు సాగు నీరు అందించాలి

ఆందోళన చేస్తున్న విద్యావంతులు వేదిక నాయకులు

గార్ల, మార్చి 29 : సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ చేసి ఇల్లందు, డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంపాల విశ్వ కోరారు. శనివారం మండల కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్టిబోయిన శ్రీనివాస్, గుండా వెంకట రెడ్డి, కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

బయ్యారం మార్చి 29 : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య ట్రాన్స్‌కో సిబ్బందికి సూచించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బయ్యారం, కట్టుగూడెం గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు ట్రాన్స్ ఫార్మర్లను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే, కట్టుగూడెంలో విద్యుత్ పొదుపు, ప్రమాదాల నివారణ అంశాలపై ఏర్పాటు చేసిన వినియోగదారుల సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని సూచనలిచ్చారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ నరేశ్, డీఈ విజయ్,ఏడీఏ రమేశ్, ఏఈ సుమన్, నాయకులు పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే కనకయ్యకు జగ్గుతండాకు చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. కొందరు ఏకపక్షంగా వ్యవహరిస్తూ గ్రామంలోని అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాగేందర్, రమేశ్, సునీల్, సైదులు, క్రాంతి తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

తొర్రూరు, మార్చి 29 : గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి తెలిపారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

తొర్రూరు, మార్చి 29 : మండలంలోని నాంచారిమడూరు పాత నవోదయ స్కూల్‌లో నిర్వహించనున్న జ్యోతిబా పూలే తెలంగాణ(పురుషులు) డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి రెండు నెలలపాటు(ఏప్రిల్,మే) గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ హరిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ, ఎకనామిక్స్‌లో రెండు ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు పీహెచ్‌డీ/సెట్/నెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. డెమో, మౌఖిక పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల వారు ఏప్రిల్ 4లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

సుధాకర్‌రావు దంపతులను సన్మానిస్తున్న ఎంఈవో

నెల్లికుదురు, మార్చి 29 : ప్రభుత్వ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు. మండలంలోని కేజీ తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉసిరికపల్లి సుధాకర్‌రావు ఉద్యోగ విరమణ సభను హెచ్ఎం గుగులోత్ బోజ్యా అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈవో పాల్గొని సుధాకర్‌రావు దంపతులను సన్మానించారు. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-000

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★WANTED LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

PLOT FOR SALE

★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులపై అక్రమ కేసులు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

జర్నలిస్ట్ సతీశ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల నమస్తే తెలంగాణ విలేకరి కొండ సతీశ్‌పై అక్రమ కేసులు నమోదు చేసి మానుకోటలోని సబ్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి దయాకర్‌రావు సబ్‌జైలులో జర్నలిస్టు సతీశ్‌ను పరామర్శించారు. అతడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా పత్రికల్లో రాసే రిపోర్టర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కేసులు నమోదు చేస్తున్నదన్నారు. ఇటీవల కాలంలో పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో బయట వ్యక్తులతో పోలీసులు కలిసి మందు పార్టీ చేసుకున్నారని, దీనిపై సతీశ్ వెలుగులోకి తెచ్చారని ఆయన వివరించారు. దీనిపై డీజీపీ స్పందించి ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారని తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిరంతరం వార్తలను రాయడంతో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఎర్రబెల్లి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారు చేస్తున్న పనులు ప్రజలు చూస్తున్నారని, ప్రశ్నించిన ప్రతి వారిపై కేసులతో భయ పెడుతున్నారని తెలిపారు. ప్రజలు, జర్నలిస్టులు ఐక్యంగా నిలిచి ఇలాంటి కేసులను వ్యతిరేకించాలని కోరారు. జర్నలిస్టు సతీశ్‌ను వెంటనే విడుదల చేయాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నాయిని రంజిత్‌కుమార్, లునావత్ అశోక్‌నాయక్, మార్నేని రఘు, ఆవుల వెంకన్న, దాము నాయక్, నవీన్ రామచంద్రు, నర్సింగ్ వెంకన్న పాల్గొన్నారు.

రిటైర్డ్ డీఎంహెచ్‌వోకు సన్మానం

జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ ఉద్యోగ విరమణ సభను పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మురళీధర్‌ను శాలువాతో సత్కరించారు. భవిష్యత్‌లో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే మురళీ నాయక్ కూడా మురళీధర్ దంపతులను శాలువాతో సన్మానించారు.

వివాహిత అదృశ్యం

హంసి

గూడూరు, మార్చి 29 : భర్తతో గొడవపడి ఇంట్లో నుంచి మహిళ వెళ్లిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై గిరిధర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని కుమ్రం భీం నగర్‌కు చెందిన నునావత్ హంసి (48) భర్తతో గొడవ పడి ఈ నెల 28న ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు గ్రామంలో, బంధువుల ఇళ్లలో వెతికినా కనిపించకపోవడంతో కుమారుడు మంగీలాల్ శనివారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అన్నపై దాడి చేసిన తమ్ముడి అరెస్టు

గూడూరు, మార్చి 29 : అన్నపై కత్తితో దాడి చేసిన ఘటనలో తమ్ముడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి శనివారం తెలిపారు. మండలంలోని జంగుతండా పంచాయతీ పరిధి రాజ్యాతండాకు చెందిన మూడు బాలు తన అన్న మూడు లింగాపై కుటుంబం తగాదాల నేపథ్యంలో శుక్రవారం కత్తితో దాడి చేశాడు. దీంతో లింగాకు తీవ్ర గాయాలయ్యాయి. లింగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బాలును అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

డోర్నకల్, మార్చి 29 : తిరుపతి నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం పొగలు వచ్చాయి. డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో ఎస్1 బోగిలోని బ్రేక్ పట్టివేయడంతో ఒక్కసారిగా పొగలు లేచాయి. దీంతో రైలును స్టేషన్‌లో ఐదు నిమిషాల పాటు నిలిపివేశారు. ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రైల్వే అధికారులు బ్రేక్ సరి చేయడంతో రైలు యథావిధిగా వెళ్లింది.

బైండోవర్ ఉల్లంఘనకు రూ.50 వేల జరిమానా

తొర్రూరు, మార్చి 29 : బైండోవర్ ఉల్లంఘించిన ఒకరికి రూ.50 వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లికి చెందిన పెరుమాండ్ల సుజాత భర్త వీరస్వామి గతంలో గుడుంబా దాడుల్లో పట్టుబడగా, ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయితే, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి అతడు మళ్లీ గుడుంబా తయారు చేశాడు. దీంతో ఎక్సైజ్ అధికారులు బ్రీచ్ కేసులు నమోదు చేసి నర్సంపేట జిల్లా జైలుకు రిమాండ్ చేయగా, రూ.50 వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు ఎం రవళీరెడ్డి, ఎన్ శంకర్ పాల్గొన్నారు.

నల్ల బెల్లం, పటిక పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు

మరిపెడ, మార్చి 29 : నల్లబెల్లం, పటికను పట్టుకొని శనివారం ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. మండలంలోని మేగ్యతండా, వాల్యా తండాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న మేగ్య తండా శివారు స్టేజ్ తండాకు చెందిన భూక్యా వెంకన్న, వాల్యా తండాకు చెందిన తేజావత్ నాన్య, నర్సింహులపేట మండలం గోపా తండాకు చెందిన అజ్మీర కోటయ్యను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10.5 క్వింటాల నల్లబెల్లం, క్వింటా పటికను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కారు ఢీకొని ఒకరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : కారు ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. మాధవాపురానికి చెందిన నర్సింహ రోజూ కూలీ పనుల కోసం బైక్‌పై మానుకోటకు వస్తుంటాడు. ఈ క్రమంలో శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ క్రాస్‌రోడ్డు వద్ద అతడిని ఓ కారు ఢీకొట్టింది. దీంతో నర్సింహకు తీవ్రగాయాలు కాగా, స్థానికులు దవాఖానలో చేర్పించారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని నర్సింహ భార్య జర్పుల పార్వతి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

జాటోత్ స్వామి నాయక్(ఫైల్)

నర్సింహులపేట, మార్చి 29: మండలంలోని ఉమ్మడి కొమ్ములవంచ జీపీ సర్పంచ్‌గా పని చేసిన జాటోత్ స్వామి నాయక్(65) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఉమ్మడి జీపీలో 1995 నుంచి 2000 వరకు సర్పంచ్‌గా ఆయన పనిచేశారు. ఈ మేరకు మృతదేహానికి పలువురు పూల మాల వేసి నివాళులర్పించారు.

నర్సింహులపేట : పాఠశాలలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు : బ్రాహ్మణకొత్తపల్లి పాఠశాలలో ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలల్లో ఘనంగా ఉగాది వేడుకలు

నర్సింహులపేట/దంతాలపల్లి/నెల్లికుదురు, మార్చి 29 : తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను విద్యార్థులకు తెలియజేసేందుకు శనివారం ముందస్తుగా పాఠశాలల్లో నిర్వహించారు. నర్సింహులపేట పాఠశాల తరగతి గదులకు మామిడాకులు కట్టి, ఉగాది పచ్చడి చేసి, తాగారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, దంతాలపల్లి మండలకేంద్రంతోపాటు పెద్దముప్పారం, దాట్ల, కుమ్మరికుంట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉగాది పచ్చడి తయారు చేసి, వేడుకలు నిర్వహించారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కూల్‌డ్రింక్ వద్దు.. సహజ పానియలే ముద్దు అనే సందేశంతో ఉగాది పచ్చడి చేసి, గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, అశోక్, యాకుబ్ రెడ్డి, అనిల్, సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : వరి కోతల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. శనివారం పట్టణంలోని ఏటిగడ్డతండా రైతు వేదికలో జిల్లా రవాణా శాఖ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరికోత మిషన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని, వాటి యజమానులు యంత్రాలకు సంబంధించిన డాక్యుమెంట్లను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. యంత్రాల వల్ల ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. ఏడీఏ శ్రీనివాస్ రావు, ఏవో తిరుపతి రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

భద్రయ్యకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి, మార్చి 29 : మండల కేంద్రానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత దైద భద్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, కురవి అధ్యక్షుడు కొనతం విజయ్, సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య, ఇరుగు వెంకన్న, దేవర శెట్టి మల్చూర్, దడిగల రవి, దళిత నాయకులు మిరియాల శ్రీనివాస్, ఉల్లందుల మహేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గంగారం, మార్చి 29 : మండల కేంద్రంలోని భూర్కవాని గుంపునకు చెందిన మూడిగ వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామ గ్రాడ్యుయేట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.12 వేల ఆర్థికసాయం అదజేశారు. ఈ మేరకు వీరస్వామి రెండో కూతురు పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షుడు జెజ్జరి రాము, ముఖ్య సలహాదారులు మెల్కం వీరస్వామి, పెనక రామయ్య, కమిటీ సభ్యులు ప్రశాంత్, ఆనంద్, రాంబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు

యాకూబ్ జానీ కుటుంబానికి..

గార్ల : పట్టణానికి చెందిన జర్నలిస్టు యాకుబ్ జానీ(55) శుక్రవారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఐజేయూ నాయకులు శనివారం పరామర్శించారు. మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.6వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు నేలం శ్రీనివాస్, రూపన్ శంకర్, రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్, తోడేటి రాము పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలి

కురవి, మార్చి 25 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని పీడీఎస్ఈ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేద గిరిజన విద్యార్థులున్నారని, వారందరూ ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, రమేశ్, ప్రకాశ్, విజయ్, గణేశ్ పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : నేటి యువత సన్మార్గంలో నడవాలని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరిజెంట్ బార్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత గంజాయి వంటి చెడు అలవాట్లకు లోను కాకుండా సన్మార్గంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చదువుతో పాటు యువత క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నా రు. కార్యక్రమంలో రవీంద్ర గుప్త, వాసుదేవ, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

డోర్నకల్/కురవి, మార్చి 29 : డోర్నకల్ మండలంలోని పలువురు లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, తహసీల్దార్ కృష్ణవేణి అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 24 చెక్కులు పంపిణీ చేశారు. అలాగే, కురవి ఎంపీడీవో కార్యాలయంలో కురవి, సీరోలు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 112 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవికి ఓయూ డాక్టరేట్

దంతాలపల్లి, మార్చి 29 : మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మిడతలపల్లి చిరంజీవి ఓయూలో డాక్టరేట్ అందుకున్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొన్న ఆయన 'పోలేన్ ఐడెంటిఫికేషన్ అండ్ డైవర్సిటీ ఇన్ సెలెక్టెడ్ మెడిసినల్ ఫ్లాట్స్ ఆఫ్ హైదరాబాద్ తెలంగాణ స్టేట్ ఇండియా' అనే అంశంపై డాక్టర్ ఛాయా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న చిరంజీవిని గ్రామస్తులు అభినందించారు

నేడు కవి సమ్మేళనం

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కరించుకుని పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. పోటీల వివరాల కోసం 90002 45448 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

'ఆదివాసులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం'

పోస్టర్ ఆవిష్కరిస్తున్న గౌని ఐలయ్య, నాయకులు

బయ్యారం మార్చి 29 : కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఆదివాసీ జాతికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య ఆరోపించారు. ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని కార్యాలయం ఎదుట శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు జల్, జంగిల్, జమీన్ అంటూ అడవిలోని సహజ సంపదను కాపాడుకోవడానికి పోరాడుతున్నారన్నారు. వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం నిధులు, ప్రాజెక్టుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమను చూపిస్తోందన్నారు. ఆపరేషన్ కగారికి వ్యతిరేకంగా సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు, యాకయ్య, తుడుం వీరభద్రం, రామగిరి భిక్షం, నేతకాని రాకేశ్, ఏపూరి వీరభద్రం, మురళి, ఎస్‌కే యాకూబ్ పాషా, శేషు, యుగంధర్, మహేశ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల గొడవ.. మనస్తాపంతో తనయుడి ఆత్మహత్య

భిక్షపతి(ఫైల్)

కురవి(సీరోలు), మార్చి 29 : ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడుతుండగా తండ్రిని నెట్టివేసి, మనస్తాపంతో కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కాంపల్లి గ్రామానికి చెందిన రేపాల రాజు, రాధిక దంపతుల కొడుకు రేపాల భిక్షపతి(22) డిగ్రీ పూర్తి చేశాడు. అయితే, రాజు, రాధిక ఈ నెల 16న కురవి మండలం సూదనపల్లి గ్రామంలోని బంధువుల ఇంట్లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి వెళ్లారు. అలాగే, అక్కడి నుంచి చిన్నగూడూరులోని బంధువుల ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమానికి గత ఆదివారం వెళ్లారు. రాత్రి కావొస్తుండడంతో ఇంటికి వెళ్దామని ఇంట్లో కొడుకు ఒక్కడే ఉన్నాడని భార్యతో రాజు గొడవపడ్డాడు. దీంతో ఇద్దరు అదే రాత్రి కాంపల్లికి చేరుకున్నారు. ఇంటికొచ్చిన తర్వాత కూడా భార్యభర్తలు గొడవపడుతున్న క్రమంలో అమ్మను ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించగా తండ్రికి, కొడుకు భిక్షపతికి మాటమాట పెరిగింది. దీంతో తండ్రి రాజును భిక్షపతి అనుకోకుండా నెట్టడంతో గోడకు తగిలి కింద పడ్డాడు. మనస్తాపం చెందిన భిక్షపతి రాత్రి గడ్డి మందు తాగి బయటే నిద్రించాడు. సోమవారం తెల్లవారుజామున భిక్షపతి వాంతులు చేసుకుంటుండగా తల్లిదండ్రులు గమనించి మహబూబాబాద్‌లోని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లగా చికిత్సపొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై నగేశ్ తెలిపారు. కాగా, ఒక్కగానొక్క కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మహేశ్ కుటుంబానికి పరిహారం మంజూరు

గార్ల, మార్చి 29 : సీతంపేట గ్రామంలో ఆదివాసీ యువకుడు గుమ్మడి మహేశ్ హత్యకు గురికాగా బాధిత కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కంపెన్సేషన్ కింద మొదటి విడుతగా రూ.4,12,500 మంజూరైంది. మహేశ్‌ను పక్కింట్లో ఉన్న గంధసిరి మంజుల, కృష్ణ దంపతులు హత్య చేయగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి పరిహారం అందజేయడంతో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి, నాయకులు గోదాల మోహన్ రెడ్డి, కోనకంచి రామకృష్ణ, పూర్ణయ్య, వాంకుడోత్ వీర్యా నాయక్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీహెచ్

రోగితో మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

కురవి, మార్చి 29 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్(డీహెచ్) అధికారి డాక్టర్ రవీందర్ నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని అన్ని గదులు, రికార్డులు, ఓపీ, వార్డులు, ఫార్మసీ గదిని పరిశీలించారు. రోగులను కలిసి మాట్లాడారు. అన్ని జాతీయ కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, డీపీఎంవో ఎల్లయ్య, సీహెచ్ శ్రీహరి, హెచ్ఈవో గౌసుద్దీన్, ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులు, సూపర్‌వైజర్లు రాజకుమారి, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

ఆదివాసీల సభను విజయవంతం చేయాలి

గంగారం, మార్చి 29 : ఆదివాసీ గిరిజనుల ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 17న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఆదివాసీ తుడుందెబ్బ బహిరంగ సభ కరపత్రాలను శనివారం మండల కేంద్రంలో పెనక పెనక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కల్లి రమేశ్, దొరపటేళ్ల సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, ఈసం శ్యామ్‌రావు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వారోత్సవాలు అధికారికంగా నిర్వహించాలి

నెల్లికుదురు, మార్చి 28 : బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్, సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వమే అధికారికంగా వారోత్సవాలు నిర్వహించాలని బహుజన చైతన్య ఐక్యవేదిక నాయకులు తూళ్ల వెంకన్న, ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 5 నుంచి 14 వరకు బహుజన మహనీయుల జయంతి వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బాబు గౌడ్, గట్టయ్య, టీవీ వివేక్, వెంకన్న, హరీశ్, అశోక్, రవి, మహేందర్ పాల్గొన్నారు.

డ్రామా జూనియర్స్‌కు శ్రీజన్‌రెడ్డి

ఇనుగుర్తి, మార్చి 29 : మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి మణి–అనిల్‌రెడ్డి దంపతుల కుమారుడు బొబ్బిలి శ్రీజన్‌రెడ్డి జీ తెలుగు చానల్‌లో ప్రసారమయ్యే డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌కు ఎంపికయ్యాడు. తమ కుమారుడు శ్రీజన్‌రెడ్డి గతంలో ఈ టీవీలో ప్రసారమయ్యే ఢీ షోలో కూడా పాల్గొన్నాడని ఇన్‌స్టా గ్రామ్, ఫేస్‌బుక్‌లో రీల్స్ చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడని తల్లిదండ్రులు మణి–అనిల్‌రెడ్డి తెలిపారు. డ్రామా జూనియర్స్‌కు శ్రీజన్‌రెడ్డి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా 'ఏక్ భారత్.. శ్రేష్ఠ్ భారత్'

మరిపెడ, మార్చి 29 : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండలంలోని వీరారం ప్రభుత్వ పాఠశాలలో ఏక్తా దివాస్ పురస్కరించుకుని 'ఏక్ భారత్.. శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు హర్యానా, రాజస్థాన్ ప్రాంత వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం రామగిరి మధు, ఉపాధ్యాయులు రవి, జానకి, వెంకట్, అనిల్ కుమార్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రేరణ కార్యక్రమంలో పాల్గొన్న పరికిపండ్ల అశోక్

విద్యతోనే సమాజంలో గుర్తింపు

బయ్యారం మార్చి 29 : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని సైకాలజిస్ట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌వో నీలిమ అధ్యక్షతన విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ప్రణాళిక –పునశ్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెళకువలు, ఆందోళనను అధిగమించే సూత్రాలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ఉపాధ్యాయులు జ్యోతి, శారద, నిర్మల, కవిత పాల్గొన్నారు.